## ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

### - ఏపి రైతు సంఘం నేతలు డిమాండ్

ధర్మవరం, ఆగస్టు 21 ప్రభాతవార్త



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధశారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఉపాధిహామీ పథకం పనిదినాలు 200 రోజులకు పెంచానలి, అంతేకాకుండా ఉపాధి కూలీలకు వేతనం రూ.600 పెంచడంతోపాటు పనికి సరిపడే పనిముట్లు ప్రభుత్వం సమకూర్చి ఇవ్వాలన్నారు. అంతేకాకుంకడా గత ప్రభుత్వం చేసిన పని విధానాన్ని సరైన పద్ధతిలో చేయలేదన్నారు. కూలీలతో పనులు చేయకుండా యంత్రాలతో చేయడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిన కూలీలను మన ప్రాంతాలకు రప్పించి వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చి పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామీణ ప్రాంతాలలో చిన్న, సన్నకారు రైతులు, పేదలు పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు కన్వీనర్ జేవి.రమణ, సిఐటియు సీనియర్ నాయకులు ఎన్‌హెచ్.బాషా, సిపిఎం పట్టణ కార్యదర్శిశేషంపల్లి మారుతి, చేనేత నాయకులు వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న విష జ్వరాలు

### - ఆసుపత్రుల్లో పెరుగుతున్న రోగులు

మడకశిర టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త



అతిసార వ్యాధులు, విషజ్వరాలతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా వారం రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురిసి తగ్గడంతో వాతావరణంలో మార్పులు సంభవించి, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం పేరుకుపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. అతిసారా వ్యాధులు, డెంగీ, మలేరియా, జ్వరాలు విస్తరించడంతో ఆసుపత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. అతిసార డెంగ్యూ, మలేరియా జ్వరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు వణికిపోతున్నారు. దగ్గు, జలుబుతో పాటు ఇతర లక్షణాలు ఉండటంతో అనేక మంది ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కాగా నియోజకవర్గంలో గుడిబండ మండలం ఎం.రాయపురం, రొళ్ల మండలానికి చెందిన మరొకరు దాదాపు 6 నుంచి 8 మంది దాకా మృతి చెందారు. పిహెచ్‌సి ఓపిల్లో వందల సంఖ్యలో జ్వర పీడితులు ఓపికి వస్తున్నారు. మడకశిర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతీ రోజు వందల సంఖ్యలో ఓపి పేషంట్లు వస్తుండగా, అందులో సుమారు 30 మంది జ్వర లక్షణాలు ఉన్న వారేనని వైద్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సీజనల్ వ్యాధుల నుంచి రక్షించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ఏరులై పారుతున్న కర్ణాటక మద్యం

### - పట్టించుకోని ఎక్సైజ్ శాఖ

అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలంలో ఉన్న దాదాపు 90శాతం గ్రామాల్లో కర్ణాటక మద్యం ఏరులై పారుతున్నా ఎక్సైజ్ శాఖ, ఇటు పోలీసుశాఖ నిద్రపోతోందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. అగళి మండలం పూర్తిగా కర్ణాటక సరిహద్దు ప్రాంతం అగళికి కిలోమీటర్ సమీపంలో కర్తేపల్లిలో కర్ణాటక మద్యం షాపు ఉంది. అదే విధంగా ఒసహళ్లి రొంటువల, మిడిగేసి, వసికెర, తిమ్మసాగర ఇలా మండలంచుట్టూ రెండు మూడుకిలోమీటర్ల దూరంలో కర్ణాటక మద్యం షాపులు ఉండటంతో వాటి నుంచి మద్యం తెచ్చి మండలంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకుని అక్రమ మద్యంని అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భారత్ బంద్‌లో భాగంగా తహశీల్దారుకు వినతి

అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న మాల మహానాడు నేతలు

భారత్ బంద్‌లో భాగంగా అగళి మండలంలోని మాల మహానాడు నాయకులు ఎస్సీ ఎ,బి,సి,డి వర్గీకరణ నిలుపుదల చేయాలని అగళి తహశీల్దారు కార్యాలయం ముందు కలిసి ఇన్‌చార్జ్ తహశీల్దారు సుబ్బారాయుడుకు మాల మహానాడు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు నాయకులు వెంకట స్వామి, నారాయణప్ప, బాలకృష్ణ, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కేంద్రాలు ఆరు నెలలుగా పనిచేయలేదే..

అగళి, ఆగస్టు 21 ప్రభాతవార్త

అగళితోపాటు నర్సాంబూది సచివాలయానికి పేరుకు ఆధార్ కేంద్రాలను మంజూరు చేశారు కానీ ఆరు నెలలుగా పని చేయలేదు. సాంకేతిక సమస్యల కారణంగా పని చేయడం లేదు. సచివాలయాలకు ఆధార్ పనుల కోసం వెళ్లిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కేంద్రంలో సిస్టంలు ఉన్నాయి కానీ లాగిన్ రావడం లేదని సంబంధిత ఉద్యోగులు చెబుతున్నారు. నూతనంగా ఆధార్ కార్డులు తీయించడానికి పేర్ల తప్పులు సరి చేసుకోవడానికి పుట్టిన తేదీలు సరిచేయడం లాంటివి ఆధార్ కేంద్రానికి వెళ్తే పని చేయడం లేదని సంబంధిత ఉద్యోగులు చెబుతున్నారు. పేరుకు ఆధార్‌కేంద్రాలు ఉన్నాయి కానీ పని చేయకపోవడంతో ఆధార్ పనుల కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలు కూర్చి కర్ణాటక రాష్ట్రం శిర, తుమకూరు, మధుగిరి తదితర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారు. ఇది ఎంతో వ్యయ ప్రయాసాలతో కూడుకున్న పని. ఆధార్ కేంద్రాలను మంజూరు చేశారు కానీ అవి ఆరు నెలలుగా మొరాయిస్తున్నా సంబంధిత సాంకేతిక నిపుణుల కమిటీ సరి చేయకపోవడంతో ముఖ్యంగా విద్యార్థులు, పేర్లు తప్పులు ఉన్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడికి తీవ్రగాయాలు

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన హరున్

ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం పాల్తూరు-హావళిగి గ్రామాల మధ్య బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాల్తూరు గ్రామానికి చెందిన హరూన్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పాల్తూరుకు చెందిన అతను పనిమీద హావళిగికు వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో అతను నడుపుతున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు అతన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## వై.రాంపురం, మైలారంపల్లి గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు

### - చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి డి.దుర్గా కళ్యాణి



హాజరైన ప్రజలు

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే సత్వర న్యాయం పొందడానికి వీలుంటుందని న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మెన్, ఉరవకొండ జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గా కళ్యాణి అన్నారు. న్యాయ సాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మండల పరిధిలోని వై.రాంపురం, మైలారంపల్లి గ్రామాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి డి.దుర్గా కళ్యాణి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, కోర్టు అందించే ఉచిత న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీలు స్త్రీలు, వికలాంగులు, మానవ అక్రమ రవాణా బాధితులకు, ఏడాదికి 3 లక్షల రూపాయల ఆదాయం ఉన్న ప్రతిఒక్కరికి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గృహహింస చట్టం, రోడ్డు భద్రత తదితర అంశాలపై గుర్చి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించడం ద్వారా సమస్యలు ఉత్పన్నం కావన్నారు. గ్రామాల్లో అందరూ కలిసి మెలిసి అభివృద్ధి చెందాలని చిన్న చిన్న సమస్యలపై గొడవలు పడి కేసులు పెట్టుకోవడంవల్ల ఇబ్బందులు పడాల్సి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, మండల పరిషత్ ఏఓ వి.జయరాములు, కౌకుంట్ల పంచాయతీ కార్యదర్శి బాల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షం..!

### - పొంగి పొర్లిన వాగులు, వంకలు, నీట మునిగిన పంట పొలాలు

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త



జరుట్ల రాంపురం రామలింగేశ్వరస్వామి పాదాలు తాకుతూ ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వంకను చూస్తున్న ప్రజలు



కల్వర్లు పైనుండి పారుతున్న వంక నీరు

నియోజకవర్గంలో మంగళవారం అర్ధ రాత్రి మొదలు, బుధవారం తెల్లవారు జాము వరకు భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగి పొర్లగా వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెరువులు, కాలువలు నిండి మరువ పారడంతో వివిధ గ్రామాల్లో పంట పొలాలు మునిగిపోయి రైతులకు నష్టం ఏర్పడింది. బెలుగుప్ప మండలంలో అత్యధికంగా 89.8 మిల్లీ మీటర్లు, వజ్రకరూరు మండలంలో 82.6 మిల్లీ మీటర్లు, కూడేరు మండలంలో 78.4 మిల్లీ మీటర్లు, ఉరవకొండ మండలంలో 62.4 మిల్లీ మీటర్లు, విడపనకల్లు మండలంలో 42.4 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది. వజ్రకరూరు మండలంలోని జరుట్ల రాంపురం కొట్టాల, వెంకటాంపల్లి చెరువులు నిండిపోయి మరువ పారింది. దీంతో దక్షిణ కాశీగా పిలువబడే వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం పక్క నుండి భారీ వంక పారుతోంది. దాదాపు 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఇంత భారీ వంక పారలేదని గ్రామస్థులు తెలిపారు. వంకనీరు స్వాయంభూవుగా వెలసిని జరుట్ల రామలింగేశ్వరస్వామి పాదాలను తాకుతూ పారుతుండగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఆ అద్భుతమైన దృశ్యాన్ని తిలకించి మంత్ర ముగ్ధులవుతున్నారు. బూదగవి చెరువు మరువ పారగా నింబగల్లు, ఉండబండ వంకలు ఉద్ధృతంగా ప్రవహించడంతో ఉదయం కొద్దిసేపు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ పంట కాలంలో ఉరవకొండ ప్రాంతంలో అధికంగా సాగైన కంది పంటకు అక్కడక్కడా సాగైన వేరుశెనగ ఇతరత్రా పంటలకు మేలు చేకూరుస్తుందని రైతులు చెబుతున్నారు. రాత్రిళ్లు వర్షాలు కురుస్తున్నా పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## భారీ వర్షానికి నీట మునిగిన 100 ఎకరాల వరి పంట

### - వెంకటాంపల్లిలో గ్రామంలో రైతులకు అపార నష్టం

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త





వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి గ్రామంలో నీట ముగిసిన వరి మడులు

బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి గ్రామంలో దాదాపు 100 ఎకరాల్లో దాదాపు పక్షం రోజుల వయసుగల వరి పైరు నీట మునిగింది. బోరు బావుల కింద ఎకరాకు 15వేల రూపాయలు రైతులు పెట్టుబడి పెట్టి పంట పెట్టగా భారీ వర్షానికి గ్రామంలోని చెరువు నిండి మరువపారి వర్షపునీరు వరి మడులను ముంచెత్తిందని గ్రామ సర్పంచ్ భూమా కమలమ్మ తెలిపారు. గ్రామానికి చెందిన రైతులు బి.అనీల్‌రెడ్డి, టి.కుళ్లాయిస్వామి, బి.భాస్కర్‌రెడ్డి, బి.లింగారెడ్డి, బి.చంద్రరెడ్డి, బి.నారాయణరెడ్డి, బి.సోమిరెడ్డి, బి.ముష్టూరురెడ్డి, బి.శివారెడ్డి, కె.విజయసింహా, కె.ప్రేమానందం, బి.అనసూయ, పి.నల్లెన్న, పి.నరసింహులు తదితరులు నష్టపోయారని సమాచారం. ప్రభుత్వం తమకు పరిహారం అందించి ఆదుకోవాలని నష్టపోయిన రైతులు కోరుతున్నారు.

## రేపు ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్‌పై గ్రామసభ

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీన శుక్రవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై గ్రామసభ జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామసభకు ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## డాక్టర్ పై అత్యాచారం, హత్య ఘటన నింధితులకు కఠిన శిక్షలు అమలు చేయాలి

### - అంగన్‌వాడీ వర్కర్ల ఆధ్వర్యంలో నిరసన

ధర్మవరం, ఆగస్టు 22 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్, సిబ్బంది

డాక్టర్‌పై కలకత్తాలో అమానుషంగా కొందరు దుండగులు సామూహికంగా అత్యాచారం చేసి ఆమె ప్రాణాలను తీసిన వారిపైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా బుధవారం సాయంత్రం అంబేద్కర్ సర్కిల్ వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, సిఐటియు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వఆడీ వర్కర్స్ నాయకురాలు, సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ప్రతిరోజు ఏదో ఒక చోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేరస్తులను కఠినంగా శిక్షించకపోవడంతో మహిళలపై దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షలు కఠినంగా ఉండాలని అందుకు సంబంధించిన జీవోలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని మహిళలకు రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు అమలు చేయాలని, వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ముఖ్యంగా డాక్టర్ పై దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల కన్వీనర్ జెవి.రమణ, కో కన్వీనర్ ఎల్ ఆదినారాయణ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కార్యదర్శి డి.చంద్రకళ, నాయకురాలు దీన, సరస్వతి, నూర్జహాన్, నాగేశ్వరి, ఫాతిమా, పోతక్క, మాన్చాలి, లలిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహకార సొసైటీల్లో సభ్యులుగా ఉన్న...రైతులందరికీ ఈకెవైసి చేయాలి

### - 5 సొసైటీల పరిధిలో సభ్యులుగా 7,402 మంది రైతులు

### - సిఇఒల సమావేశంలో ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా

గోరంట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

మండలంలోని ఐదు వ్యవసాయ సహకార సొసైటీల్లో సభ్యులుగా వున్న ప్రతి ఒక్క రైతు ఈకెవైసి ఆన్‌లైన్ చేయాలని ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా తెలిపారు. పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం మండలం లోని ఐదు సహకార సొసైటీల సిఇఒలు, వారి కార్యాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండల పరిధిలో గల గోరంట్ల సొసైటీలో 2,048 మంది రైతులు, పాలసముద్రం సొసైటీలో 1,400 మంది రైతులు, వానవోలు సొసైటీలో 1,146 మంది రైతులు, గౌనివారిపల్లి సొసైటీలో 1,405 మంది రైతులు, బూదిలి సొసైటీలో 1,402 మంది రైతులు సభ్యులుగా నమోదై వున్నారని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరితగతిన సిఇఒలు సొసైటీలోని సభ్యులుగా వున్న రైతులకు సంబంధించిన ఈకెవైసి ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు.

## పాలసముద్రం చెరువు వద్ద గంగపూజ

### - గ్రామ పెద్దలు జయచంద్రారెడ్డి, ప్రమీలమూర్తి, కాంగ్రెస్ నేత నరసింహులు చేతుల మీదుగా పూజలు

గోరంట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త



గంగపూజ నిర్వహిస్తున్న గ్రామపెద్దలు

పాలసముద్రం చెరువుకు సాంప్రదాయ ప్రకారం గంగపూజ పాలసముద్రం చెరువు మరువపారుతున్న శుభసందర్భంగా చెరువుకు గంగపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద జయచంద్రారెడ్డి, పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు, సర్పంచు గంగప్ప, ఎంపిపి ప్రమీలమూర్తి, మాజీ ఎంపిపి ఫక్రుద్దీన్, గోవిందరెడ్డి, మనోహర్, స్కూల్ కమిటీచైర్మన్‌అంజి, సాములపల్లిరాము, జై చంద్రారెడ్డి, బత్తల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, శివప్ప, నారాయణప్ప, ఆది నారాయణరెడ్డి, సత్యప్ప, ఆదిరెడ్డి, అధికసంఖ్యలో రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పెట్రోలు అగ్ని ప్రమాదంలో తప్పిన పెను ప్రమాదం



రోడ్డుపై పెట్రోలుకు నిప్పంటుకుని పెట్రోలు బంకు వరకూ వ్యాపించిన దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 21 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రధాన కూడలి టీ సర్కిల్‌లో మోటారుసైకిలుపై తెచ్చిన పెట్రోలు ప్లాస్టిక్ క్యాను పార్కింగ్‌లో కిందపడి రోడ్డుపై ప్రవహించిన సందర్భంలో పాదాచరుడొకరు బీడి కాల్చుతూ ఆర్పివేసిన అగ్గిపుల్లను విసిరివేయగా పెట్రోలు అంటుకున్న సంఘటన పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం ఒక వ్యక్తి పెట్రోలు బంకులో రెండు వేల రూపాయల పెట్రోలును ఒక ప్లాస్టిక్ క్యానులో పోయించుకుని టీ సర్కిల్‌లోని ఒక మందుల దుకాణంలో మందులు కొనేందుకని మోటారు సైకిలును సైడు స్టాండు వేసి నిలబెట్టి మందుల కోసమని దుకాణానికి వెళ్లారు. అయితే మోటారు సైకిలుపై నుండి పెట్రోలు క్యాను కిందపడటంతో పెట్రోలంతా రోడ్డుపై కారిపోయింది. దీంతో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండానే అ మోటార్‌సైకిలు వ్యక్తి కొన్న మందులు తీసుకుని వెళ్లిపోయారు. కొంతసేపటికి అ ప్రాంతంలోనే ఫుట్‌పాత్‌పై ఉన్న పాదచారుడొకరు బీడి కాల్చుకునేందుకు అగ్గిపుల్ల వెలిగించి ఆర్పివేసిన అగ్గిపుల్లను కిందకు విసిరి వేసాడు. అంతే అక్కడ కింద రోడ్డు ప్రక్కగా ప్రవహించిన పెట్రోలు ఒక్కసారి భగ్గుమంది. సమీపంలోని పెట్రోలు బంకు వరకూ మంటలు వ్యాపించాయి. రోడ్డుపై పార్కింగ్ చేసి ఒకట్రెండు మోటార్ సైకిళ్లను పక్కకు లాగేశారు. పెట్రోలు బంకు కార్మికులు ప్రమాదాన్ని గమనించి అందుబాటులో ఉన్న బిందెలోని నీళ్ల చల్లి, మోటార్‌పంపు ద్వారా నీటిపైపుతో మంటలను ఆర్పివేసి ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన జరుగుతున్న సందర్భంలోనే పోలీసులు, పాదచారులు, పట్టణ ప్రజలు అక్కడకు చేరుకుని అసక్తిగా చర్చించుకున్నారు.

## గ్రామసభల..నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

### - గ్రామసభలపై ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం

### - పాల్గొన్న ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, ఏపిఒ వరప్రసాద్

గోరంట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ, ఏపిఒ

మండల వ్యాప్తంగా ఈ నెల 23న జరగబోవు గ్రామసభల నిర్వహణపై ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం స్థానిక ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపిడిఒతో పాటు ఉపాధి హామీ ఏపిఒ వరప్రసాద్‌ల నేతృత్వంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, ఏపిఒ వరప్రసాద్‌లు మాట్లాడుతూ గ్రామసభలకు గ్రామ పంచాయతీలోని సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇచ్చి గ్రామసభలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. గ్రామస్తులతో చర్చించి వ్యక్తిగతపనులు, కమ్యూనిటీ వర్క్స్ గుర్తించి అదే విధంగా పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఎంపిక చేసిన పనులు, వెటర్నరీ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎంపిక చేసిన పనులు, సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు ఎంపిక చేసిన పనులు అన్నీ గ్రామసభల్లో వుంచి తీర్మాణం చేసుకోవాలని తెలియచేస్తూ ఈ గ్రామ సభలకు గ్రామ పంచాయతీల వారిగా మండల స్థాయి ప్రత్యేక అధికారులను, గ్రామ సభ నిర్వహించే పంచాయతీ స్థాయి అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ గ్రామ సభలకు ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, రైతులు పాల్గొని గ్రామసభలను జయప్రదం చేయాలని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు, అన్ని గ్రామ పంచాయతీల సీనియర్ మేట్లు, పాల్గొన్నారు.

## కోల్‌కత్త ఘటనపై ఉదయ్‌కిరణ్ విద్యార్థుల నిరసన ర్యాలీ

గోరంట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన దుర్ఘటన అత్యంత దారుణమని ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నిరసన తెలుపుతూ బుధవారంపట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గుమ్మయ్యగారిపల్లి ఉదయ్‌కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గుమ్మయ్యగారిపల్లి నుండి గోరంట్లలోని గాంధీసర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన దుర్ఘటన అత్యంత దారుణమని ఇలాంటి సంఘటనలు జరగడం యావత్ ప్రపంచం సిగ్గుతో తల దించుకుంటోందన్నారు. పేద ప్రజల ప్రాణాలను కాపాడేందుకు డాక్టర్ చేసే కృషి వారు అందించే సేవా దృక్పథం సమాజానికి ఎంతో అవసరమని ఇలాంటి వారిపై దాడులు జరగడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు జరీనా, భారతి, పార్వతి, చెన్నకేశవులు, పిఇటి మధు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా - ఒకరు మృతి

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త



వ్యక్తి మృతి చెందిన దృశ్యం

44వ జాతీయ రహదారిపై పట్టణ శివారులోని కొత్తపేట ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆటోబోల్తాపడడంతో నరసింహులు(37) అనే వ్యక్తి మృతి చెందాడు. నంద్యాలజిల్లా ప్యాపిలికి చెందిన ఇతను టమోటాను విక్రయించేందుకు అనంతపురానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతునికి భార్య, ముగ్గురు సంతానం వున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ వెల్లడి

ధర్మవరం, ఆగస్టు 21 ప్రభాతవార్త



సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ రామ్‌కుమార్

పట్టణంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యక్తిగత సహాయకుడు హరీష్, మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. పట్టణ ప్రజలకు ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం వాటిపై మున్సిపల్ కార ఆయలయంలో సచివాలయ సిబ్బందితో ఇతరాత్ర అధికారులతో వారు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా రోగాలు రాకుండా ఉండేందుకు తప్పనిసరిగా శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. వివిధ సీజనల్ వ్యాధులు వ్యాప్తిని నివారించడానికి చిట్కాలతోపాటు ఆరోగ్య పర్యవేక్షణ ప్రణాళికలను వివరించడంజరిగిందని తెలిపారు. పరిశుభ్రమైన తాగునీరు, నీటి శుద్ధి, పారిశుద్ధ్యం మెరుగుపర్చడం ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడానికి చర్యలను తప్పనిసరింగా తీసుకోవాలని తెలిపారు. వైద్య సహాయం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రాంతాలలో వ్యాధి పరిస్థితి కాకుండా ప్రజా ఆరోగ్య రంగంలో ఉన్న సవాళ్లు అవసరాలను సమీక్షించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యం కొరకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మధుసూధన్‌రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాంనాయక్, ఏఎన్ఎంలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కనుముక్కలలో వ్యాధి నిరోధక టీకాలు

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలంలోని కనుముక్కల గ్రామంలో బాలింతలు గర్భిణీ స్త్రీలకు బుదవారం వైద్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం, అనంతరం గర్భవతులలోని రక్తహీనత గల వారిని గుర్తించి ఎత్తు, బరువులను చూసి పరీక్షించి, రక్తహీనతకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే షుగర్, బిపి ఉన్న ప్రజలకు పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది గ్రామంలో తిరిగి ప్రజలకు ఆరోగ్య విషయాలను, ముఖ్యంగా వర్షాకాలంలో అనేక వ్యాధులు రావడానికి ఆస్కారం ఉంది. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటించాలని, ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌పి సౌందర్య, ఏఎస్ఎం సునీత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సరస్వతి, రాధిక, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బంద్

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేసిన మాల మహానాడు నాయకులు



బంద్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అరెస్టు చేస్తున్న సిఐ

**కదిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుమతిస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా మాలలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు భారత్ బంద్ కార్యక్రమం బుధవారం కదిరి పట్టణంలో నాయకులు కొనసాగించారు. ఇందులోభాగంగానే పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆపై అంబేద్కర్ విగ్రహం నుంచి చౌక్ బజార్ వరకు మాల మహానాడు నాయకులు నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రిజర్వేషన్‌లో ప్రస్తుతమున్న కోటాను యదాతతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై ముందుకు వెళ్లకూడదని పేర్కొన్నారు. ఎస్సీ ఉప వర్గీకరణ చేస్తే మాలలు అధిక సంఖ్యలో నష్టపోతారని, కోర్టు ఇచ్చిన తీర్పును మరోసారి పరిశీలించాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తుండగా పట్టణ సిఐ నారాయణరెడ్డి, ఎస్సై రాము, పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని నాయకులకు సర్దు చెప్పి జనసేన కార్య క్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పిచ్చల రామచంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుడు రామచంద్ర, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు పి.గోపాల్, శివన్న, కుమ్మరవాండ్లపల్లి కదిరప్ప, నరేష్, కదిరి త్యాగరాజు, కదిరి రాజు, చంద్రమౌళి, బాలముని, శ్యామ్, తూపల్లి సూర్యనారాయణ, బాల వేమయ్య, సుందర్, ఆంజి నేయులు, కె.నారాయణస్వామి, కమిటీ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా దీర్ఘకాలికంగా ఉపాధి పనులు చేసి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని ఎంపిడిఓ వరలక్ష్మి ఉపాధి సిబ్బందికి సూచించారు. బుధవారం ఎంపిడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉపాధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఉపాధి పనులు భావి తరాలకు ఉపయోగపడేలా చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ ం అన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామాలలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని సూచించారు. ఈ నెల 23న అన్ని పంచాయితీ కేంద్రాలలో ఉపాధి పనుల గుర్తింపుకు నిర్వహిస్తున్న గ్రామసభలు విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఓ సుధాకర్, ఈసీ ఆంజనేయులు, హౌసింగ్ ఏఈ నాగభూషణం, టిఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె



వధూవరులతో మాజీ మంత్రి పల్లె

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ఓడీచెరువు మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం కదిరి లో నిర్వహించిన మండలంలోని యం కొత్తపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె శశికళ వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించి బహుమతులు ప్రధానం చేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, చంద్రశేఖర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కుమార్, సతీష్వర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, నారపరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్ ఉన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఛైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో రాప్తాడు గ్రామం నందు హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు సుఖవ్యాధుల పట్ల డి.ఆర్.పి. రమేష్ యాదవ్ అవాగాహన కల్పించారు. హెచ్ఐవి పట్ల ఏమైనా అనుమానాలు ఉంటే 1097కి ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అనంతపురం జిల్లాలో ఆగస్టు 12న ఉండి అక్టోబర్ 12 వరకు 200 గ్రామాల్లో అవగాహన సదస్సులు ఉంటాయని, యువత, మహిళలు, పొదుపు సంఘాలు, కార్మికులు, గ్రామ ప్రజలను భాగస్వామ్యులను చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనిమేటర్ వరలక్ష్మి, విఓ లీడర్లు, లింక్ వర్కర్లు స్వప్న, నాగేంద్ర, లక్ష్మినారాయణమ్మ మరియు మహిళలు పాల్గొన్నారు.

## 19,28వ డివిజన్లు ఎస్టీకి కేటాయించండి

- కలెక్టర్‌కు తెలుగుయువత అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటరామయ్య వినతి

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల కోటాలో నగరంలోని 19,28వ డివిజన్లను ఎస్టీకి కేటాయించాలని తెలుగుయువత అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటరామయ్య కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ నందు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అంజేశారు. నాటి మునిసిపాలిటీ నుండి నేటి కార్పొరేషన్ వరకు అన్ని కులాలకు అవకాశం కల్పిస్తున్నారని అయితే ఇంతవరకు ఎస్టీ వర్గానికి అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆయా డివిజన్లలో ఎక్కువ శాతం ఎస్టీ కులాలకు చెందిన వారు అధికంగా ఉన్నారని రోస్టర్ విధానం, జనాభా దామాషా ప్రకారం ఈసారి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్టీలకు తప్పకుండా రిజర్వేషన్ కల్పించాలని ఆయన కలెక్టర్‌ను కోరారు.

## హెచ్ఎల్‌సి కాలువపై సైడ్‌వాల్ లేని బ్రిడ్జిలను నిర్మించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**పుట్లూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

పుట్లూరు మండల కేంద్రంలోని హెచ్ఎల్‌సి కాలువపై వున్న బ్రిడ్జికి సైడ్‌వాల్ లేదని, బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందని వీటిని తిరిగి నిర్మించాలని బిజెపి శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బ్రిడ్జిపై స్కూల్ పిల్లలు, స్కూల్ బస్సులు తిరుగుతుంటాయని దానిని డబుల్ బ్రిడ్జిగా తిరిగి నిర్మించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలోని మహిళా రైతులు, డ్వాక్రా సంఘాల మహిళలు, ఆసుపత్రులకు వెళ్లే మహిళలు, తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే మహిళల సౌకర్యార్థం మండల కేంద్రంలో టాయిలెట్లు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మరి కాశీవిశ్వనాథ్, ఎస్‌సి మోర్చ మండల అధ్యక్షులు అయ్యప్ప, ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఒబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి రామాంజినేయులురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలమహానాడు జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న మాలమహానాడు సంఘం సభ్యులు

**యాడికి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మాలమహానాడు జెఎసి ఆధ్వర్యంలో బుధవారం భారత్‌బంద్ నిర్వహించారు. యాడికి మండల మాలమహానాడు సభ్యులు ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ, క్రిమిలేయర్‌పై ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బస్టాండ్ కూడలి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసన తెలిపారు. సంఘం సభ్యులు డిప్యూటి తహశీల్దార్ బాలమ్మకు వినతిపత్రం అందచేశారు. ఈ తీర్పు దళితుల ఐక్యతకు భంగం కలిగించే విధంగా వుందని ఈ తీర్పుపై మాలలు వాటి ఉపకులాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఉద్యమంలో భాగంగా మాలలు పెద్దఎత్తున పాల్గొని బంద్‌ను శాంతియుతంగా జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల మాల నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వృద్ధుల దినోత్సవం



వృద్ధురాలితో కేక్ కట్ చేయిస్తున్న సిఐ నాగార్జునరెడ్డి

**యాడికి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండలంలోని యాడికి, రాయలచెరువు, అగాపే, లీలావతి వృద్ధాశ్రమాల్లో బుధవారం సిఐ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వృద్ధుల దినోత్సవ ప్రత్యేకతను చాటుతూ ఆశ్రమ నిర్వాహకులు వృద్ధులను అక్కున చేర్చుకుని చేయూతనందిస్తున్న విధానం గురించి వివరిస్తూ సిఐ ఆశ్రమ నిర్వాహకురాలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, పలహారాలు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

## డ్రైనేజి పనులను పరిశీలించిన కౌన్సిలర్

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త**



పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున

పట్టణంలోని 30వవార్డులో జరుగుతున్న డ్రైనేజి పనులను బుధవారం వార్డు కౌన్సిలర్ మల్లికార్జున పరిశీలించారు. ఇందులో భాగంగా వార్డులోని భగత్‌సింగ్‌నగర్‌లో ఆయన పర్యటిస్తూ డ్రైనేజి సమస్యలు వుండడంతో మున్సిపల్ శానిటరీ సిబ్బందితో ఆయా పనులు చేయించి విద్యుత్ దీపాలను మరమ్మతులు చేయించారు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం వేయకుండా వుండాలని కౌన్సిలర్ ప్రజలను కోరారు.

## ఉపయోగంలో లేని బిఎస్ఎన్ఎల్ టవర్



**అమడగూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

అమడగూరు బస్టాండ్ వద్ద వున్న బిఎస్ ఎన్ఎల్ టవర్ వినియోగదారులకు అందు బాటులో లేదని మండల ప్రజలు పేర్కొంటు న్నారు. టవర్‌ను బాగా మెయింటెన్ చేసి చార్జింగ్ పవర్ పెంచితే మండలంలోని వేలాది మంది ఇతర నెట్‌వర్క్‌ల నుండి బిఎస్ఎన్ఎల్‌కి మార్చు కునేందుకు ఎదురుచూస్తున్నారని ప్రతి నెలా రీచార్జ్‌ల మొత్తం పెరిగిపోతుండడంతో ఇతర నెట్‌వర్క్‌దారులు లబోదిబో మంటున్నారు. బిఎస్ ఎన్ఎల్ టవర్‌కు సంబంధించి ఉన్నతాధికారులు వెంటనే వినియోగదారుల సేవలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుని వినియోగదారులకు మంచి సేవా కార్యక్రమాలు అమలు చేయాలని మండల ప్రజలు రామానాయక్, రాజారెడ్డి, శంకర్‌నాయక్, చాంద్‌బాష, హుస్సేన్, ఈశ్వరప్ప, నరసింహులు, తదితర మండల వాసులు పేర్కొంటున్నారు.

## నేడు యల్లనూరులో ఎమ్మెల్యే పర్యటన

**యల్లనూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండలంలో గురువారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పర్యటించనున్నట్లు తేదేపా మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కోడుమూర్తి పంప్‌హౌస్ వద్ద కృష్ణా జలాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావునా ఈ కార్యక్రమానికి మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దేశవ్యాప్తంగా కులగణన ప్రకారం రిజర్వేషన్ పెంచండి

- తహశీల్దార్ కార్యాలయంలో వినతి



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**అమరాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త**

భారతదేశ వ్యాప్తంగా కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలని మాలమహానాడు నాయకులు అమరాపురం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రజతకుమారికి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు నియోజకవర్గం అధ్యక్షులు పాండురంగమూర్తి, గౌరవాధ్యక్షులు జయరామప్ప, మాలమహానాడు మహిళా కార్యదర్శి నాగరత్నమ్మ, సభ్యులు నాగరాజు, మారుతిప్రసాద్, హరీష్, మాజీ ఎంపిటిసి నిద్రగట్ట నరసింహమూర్తి, తదితరులు మాట్లాడుతూ ఇప్పుడున్న జనాభా శాతాన్ని బట్టి ఎస్‌సిలకు 20 శాతం, ఎస్‌టిలకు 12 శాతం, బిసిలకు 35 శాతం పెంచితే సమాన అవకాశాలు వస్తాయన్నారు. ఈ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో ఆమోదించాలన్నారు. గతంలో బ్యాక్లాగ్ పోస్టులను కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జనరల్ కేటగిరికి మార్చి ఉద్యోగాలను భర్తీ చేశారని దీని ద్వారా ఎస్‌సిలు ఉద్యోగాలు పొందలేకపోయారన్నారు. ఎస్‌సి కార్పోరేషన్ రుణాలు సబ్‌ప్లాన్ ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు చిన్న పరిశ్రమల స్థాపనకు రుణాలను మాల సామాజిక వర్గానికి ఇవ్వడంలేదని దీనిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. 38 ఆర్టికల్ ప్రకారం భూములను ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు పంపిణీలో తీవ్ర అన్యాయం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలో సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసినట్లు వారు పేర్కొన్నారు. నేటికి కూడా ఎస్‌సి, ఎస్‌టిలు ముఖ్యంగా మాలమాదిగలు ఊరు బయటనే నివసిస్తున్నారని మనం హిందువులం కాదా అని వారు పేర్కొన్నారు. ఉద్యోగాల విషయంలో సామాజిక సమ్మతమైనదా అని వారు ప్రశ్నించారు. ఎస్‌సి వర్గాల వారిపై అత్యాచారాలు, దురాక్రమణలు, హత్యలు జరిగితే కూడా పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేస్తూ అన్నదమ్ముల్లా ఉన్న మాలమాదిగలను విడదీయకుండా రిజర్వేషన్లలో 20 శాతం మాలమాదిగల సామాజిక వర్గానికి కేటాయించి సమాన అవకాశాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## దళిత మహిళపై దాడి



గాయపడిన శంకరమ్మ

**తనకల్లు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కోటపల్లి హరిజనవాడకి చెందిన దళిత మహిళ శంకరమ్మను అదే గ్రామానికి చెందిన మనోజ్‌నాయుడు, అనసూయమ్మ, చిన్నక్కలు కలిసి దాడి చేసి తీవ్రంగా గాయపరడం జరిగింది. వివరాలలోకి వెళితే బాధితురాలు శంకరమ్మ భర్త వెంకటరమణ అదే గ్రామానికి చెందిన మనోజ్‌నాయుడు దగ్గర రూ. 300 రూపాయలు అప్పుగా తీసుకున్నాడు, ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడగగా ఇరువురి మధ్య ఘర ్షణ చోటుచేసుకుంది. బాధితురాలు శంకరమ్మ పోలంలోకి వెళ్ళి గడ్డి కోస్తుండగా మనోజ్‌నాయుడు, అనసూయమ్మ, చిన్నక్కలు ముగ్గురు కలిసి బాధితురాలు శంకరమ్మ తలకు, ముఖంపై దారుణంగా గాయపరిచగా అక్కడి నుండి ఆమె తప్పించుకుని వచ్చినట్లు బంధువులు తెలిపారు. బాధితురాలు శంకరమ్మ తనకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వారిపై ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మండల ఎంఆర్‌పిఎస్‌నాయకులు, దళిత సంఘాల నాయకులు ఎస్సైను కోరడమైనది. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చేయకండి

- సర్వసభ్య సమావేశంలో ఎంపిపి



సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిపి కరణం పుష్పవతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాల్లో వున్న ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సకాలంలో సమస్యలపై స్పందించడం లేదని నిర్లక్ష్యం చేస్తున్నారని తెలియచేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కరణం పుష్పవతి, జెడ్‌పిటిసి వసల్లి హనుమంతు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిర్లక్ష్యం చేయకూడదని అలా చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాల్సి వుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతబాయి, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ ధనుంజయ, మండల పరిషత్ ఏఓ భాస్కర్, మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో పొంగిన వాగులు, వంకలు



ఆర్.కొట్టాల గ్రామం వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న వంక

**విడపనకల్లు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని అనేక చోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని గ్రామాల్లో రాకపోకలు కూడా నిలిచిపోయాయి. అదేవిధంగా మండలంలోని ఆర్.కొట్టాల గ్రామం నుండి గడేకల్లు మీదుగా గుంతకల్లుకు వెళ్లే ప్రధాన రహదారిలో వున్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అంతేకాకుండా మండలంలోని హంచనహాల్, పోలికి గ్రామానికి మధ్యలో వున్న పెద్దవాగు వరదనీటి కారణంగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలో 42.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## ఉదయం 9 నుండి 2 వరకు కరెంట్ కోతలు

**గోరంట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త**

గోరంట్ల మండల వ్యాప్తంగా గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంట్ కోతలు వుంటాయని విద్యుత్‌శాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఇ మాట్లాడుతూ పుట్టపర్తిలోని 132 కెవి సబ్‌స్టేషన్ వద్ద మరమ్మతుల కారణంగా గోరంట్ల మండలంలోని విద్యుత్ కోతలు వుంటాయన్నారు.

## ఫీజుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల మౌలిక వసతులపై లేదు

- జిల్లా విద్యాశాఖ అధికారికి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల వినతి



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

పట్టణంలో జీవనజ్యోతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని వాటిపై చర్యలు తీసుకోవాలని డీఈఓ మీనాక్షికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, నిరంజన్ యాదవ్‌లు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టణంలో జీవనజ్యోతి పాఠశాలలో 1500 నుంచి 2వేలమంది వరకు విద్యార్థుల సంఖ్య ఉందని విద్యార్థులకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు లేవని కనీసం విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని పాఠశాల యాజమాన్యం సంఖ్యకు తగ్గ మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర పురుషోత్తం వెంకీ విజయ్ అశోక్, ఆంజినేయులు, మురళీ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

పశ్చిమ బెంగాల్‌రాష్ట్రంలోని కోల్‌కత్తాలోఓ కొందరు ఆగంతకులు డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్‌ని సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నింధితులను వెంటనే క ఠినంగా శిక్షించానలి నినాదాలు చేస్తూ కొత్తపల్లి మండలంలోని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులచే, మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో బుధవారం, సిపిఎం లింగన్న ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి అనంతరం హత్య చేసిన నింధితులను వెంటనే ఉరితీయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గ్రామంలో పాఠశాల, విద్యార్థులు విద్యార్థినీలు, భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంతకులను వెంటనే శిక్షించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.

## గ్రామాలలో లీగల్ క్యాంపు..



చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యాలు

**చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గంగినేపల్లి గ్రామంలో టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆర్థిక సహకారంతో ఆదిశక్తి మహిళా సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత న్యాయ సేవ సదసు ్స కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సు ఆదిశక్తి మహిళా అధ్యఓఉరాలు, కోశాధికారి ఈ కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాగుడుకు బానిస కాకుండా బాల్య వివాహాలపై, గృహ హింస చట్టాలపై ఆదిశక్తి సొసైటీ సభ్యులు ఒక నాటక రూపంలో ప్రదర్శించి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. హింసకు గురి అవుతున్న ప్రతి మహిళ చట్టం ద్వారా ఏవిధంగా హింసలు తగ్గించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిశక్తి వాళ్లకు వర్గం గౌరి, రవలి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిడిపిఓ పద్మావతిను సన్మానం



సిడిపిఓ పద్మావతిను సన్మానిస్తున్న దృశ్యం

**గుడిబండ, ఆగస్టు 21 ప్రభాతవార్త**

గుడిబండ మండల కేంద్రంలోని ఐసిడిఎస్‌కార్యాలయంలో సిడిపిఓ పద్మావతి ఉత్తమ అవార్డును అందుకున్న సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ.. అంగన్వాడీ క ేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ బాలలకు, బాలింతలకు, గర్భిణీలకు అందించే పౌష్టికాహారాన్ని సమీక్షిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న సిడిపిఓ పద్మావతికు ఉత్తమ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ క మలమ్మ, మహదేవమ్మ, లక్ష్మిదేవి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిపత్రి ప్రాంతంలో ఘోరరోడ్డు ప్రమాదం

- భార్యాభర్తలు మృతి

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ సమీపంలోని కడపరోడ్డులో బుధవారం ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ప్రతాప్‌రెడ్డి, ప్రమీల అనే దంపతులు మృతి చెందారు. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రి మండలం గదరగుట్టపల్లికి చెందిన ప్రతాప్‌రెడ్డి, ప్రమీలకు ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. ఇరువురు ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. సంతోషంగా జీవిస్తున్న వారిని మృత్యువు వెంటాడింది. వేంపల్లికి శుభకార్యానికి వెళ్లి వస్తుండగా మారమధ్యంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం అందరినీ కలిచివేసింది. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

